క్లుప్తంగా

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ



పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: బుడితి గ్రామానికి చెందిన ఐదుగురికి కొత్తగా మంజూరైన ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చేతుల మీదుగా శుక్రవారం మబగాంలో అందజేశారు. ఈ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులు 90 రోజుల్లో ఇంటి స్థలాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న వారికి వీటిని అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, పార్టీ నాయకులు నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ తదితరులున్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి



సమావేశంలో నాయకులు, అధికాకారులు

బూర్జ: బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు అన్నారు. మండలాభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం డాక్టర్ జి.రాజశేఖర్, డాక్టర్ ఐ.పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన సేవలు అందజేయాలన్నారు. ఇటీవల ప్రభుత్వం అందజేసిన నిధులు రూ.1.70 లక్షల ఖర్చులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్.రమణారావు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల పరిషత్ ఏవో ఉరిటి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, వావాం సర్పంచ్ గొల్వి విమల, పీహెచ్‌సీ సీహెచ్‌వో కె.అప్పలస్వామి ఉన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

పాతపట్నం: క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని జిల్లా సాఫ్ట్ టెన్నిస్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న అన్నారు. ఈ నేపథ్యంలో జాతీయస్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ నెల 25, 26 తేదీల్లో కాకినాడ డీఎస్ఏ టెన్నిస్ క్రీడా మైదానంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్ టోర్నమెంట్‌కు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ జట్టు శుక్రవారం ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పీఈటీ పీడీస్ గౌరవ అధ్యక్షుడు వై.శేఖర్‌బాబు, సెక్రటరీ దౌర లక్ష్మీనారాయణ, పీడీలు కృష్ణ, శ్రీను, పీఈటీలు లోకేశ్వరరావు, క్రీడాకారులు క్రీడాకారులను అభినందించారు.

సుభలయ శివాలయంలో దొంగతనం

హిరమండలం: సుభలయ కాలనీలో ఉన్న శివాలయంలో గురువారం రాత్రి దొంగతనం జరిగిందని ఎస్సై జి.నారాయణస్వామి శుక్రవారం తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏకదశి సందర్భంగా గురువారం రాత్రి ఎనిమిది గంటల వరకు అందరూ ఆలయంలో ఉన్నారు. ఆ తర్వాత ఇళ్లకు వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. చోరీ ఘటనలో 15 తులాల వెండి ఆభరణం సెట్, వెయ్యి రూపాయల నగదు పోయింది. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

యువకుడు బలవన్మరణం

నరసన్నపేట: స్థానిక దేశవానిపేటకు చెందిన చింతు సాయి (27) శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఉరి పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సాయి మనస్తాపంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సాయంత్రం ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కాగా సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై వై.సింహాచలం కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు ఎస్సై చెప్పారు.

ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

పాతపట్నం: రోడ్డు ప్రమాదాలు జరకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పాతపట్నం, సీది, హిరమండలం, పర్లాకిమిడి ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ప్రమాదకరమన్నారు. అక్రమ రవణాకు తావులేకుండా ఉండాలన్నారు. ఎస్సై మహమ్మద్ యాసీన్, ఏఎస్సైలు సింహాచలం, శ్రీనివాసులు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో భవనాలు పూర్తి

పాతపట్నం: పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో నాడు–నేడు పథకంలో భాగంగా నూతనంగా నిర్మాణం చేపడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు, మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలని ఐసీడీఎస్ పీవో టి.విమలరాణి అన్నారు. శుక్రవారం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇంజినీర్ ప్రసాద్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- శ్రీనివాసాచార్యులపేట పంచాయతీలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పేదల జీవితాల్లో వెలుగులు



మండాదిలో సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ పరిధిలోని మండాది, ఈసర్లపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేస్తూ బ్రోచర్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరువ చేయడానికి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ఉందనే విశ్వాసాన్ని ప్రజల్లో నిరంతరం పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అభివృద్ధి, సంక్షేమ సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని చెప్పారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వ పథకాలు అందించడంతో ప్రజల్లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిక మంచి గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ డి.గోవిందరావు, ఏవో మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి బి.నాగరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గురుగుబెల్లి ప్రభాకరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట: ఎమ్మెల్యే రెడ్డి శాంతి



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పాతపట్నం: ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మండలంలోని ఎ.ఎస్.కవిటి గ్రామంలో రూ.17.5 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రూ. 21.8 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులోనే సేవలను అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నారన్నారు. రైతులకు పంటల బీమా, నష్ట పరిహారం, సబ్సిడీలు వర్తింపజేస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు జి.సదాశివ, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, ఎస్ఎంఎస్ డైరెక్టర్ వెంకటరమణ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీధర్, దుర్యోధన, పనుకు మోహన్, జి.రాము, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: ఆమదాలవలస 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని టౌన్–1 ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపడుతున్నందున శనివారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఈఈ ఎస్.భయ్యన్నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సొట్టవానిపేట, టి.జి.ఆర్.నగర్, ఎఫ్‌సీఐ, కె.మన్నయ్యపేట, టి.మన్నయ్యపేట తదిరత ప్రాంతాలకు సరఫరాను నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న సీడీపీవో కామాక్షి

జలుమూరు: నాడు–నేడు పథకం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసి అభివృద్ధికి అంతా సహకరించాలని సారవకోట స్త్రీసంక్షేమ శాఖ సీడీపీవో హెచ్.కె.కామాక్షి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశం మందిరంలో సంబంధిత ఏఈ, సాంకేతిక సిబ్బంది, కార్యకర్తలతో మాట్లాడారు. మండల పరిధిలోని 29 కేంద్రాలకు మరుగుదొడ్లు, మంచినీరు, పెయింటింగ్, విద్యుత్ తదితర పనులకు సుమారు రూ.31 లక్షల నిధులు మంజూరైనట్టు చెప్పారు. సమావేశంలో ఎంఈవో మాధవరావు, ఏఈ చైతన్య, పర్యవేక్షకులు సునీత, సీతారత్నం ఉన్నారు.

అభివృద్ధి ప్రదాత సీఎం జగన్

అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను తెలియజేసే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగురవేశారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యమన్నారు. జేసీఎస్ ఇన్‌చార్జిలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: కోమర్తి కాలనీలో సర్వే చేసి లబ్ధిదారులకు రసీదులు ఇస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకులు



హిరమండలం సచివాలయం-2లో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: చల్లవానిపేటలో కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి తదితరులు



పోలాకి: అంపలాంలో బోర్డును ఆవిష్కరిస్తున్న మండలపరిషత్ సలహాదారు బైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారావు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ



సారవకోట: అలుదులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మెళియాపుట్టి : బాణాపురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: బెలమాంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు



పాతపట్నం: ఎ.ఎస్.కవిటిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: లక్ష్మీనగర్‌లో మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్



బూర్జ: అల్లెనలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

అణగారిన వర్గాలకు పెద్దపీట



ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఎస్సీసెల్ నాయకులు

పోలాకి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అణగారిన వర్గాలకు పెద్దపీట వేసే ప్రభుత్వం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు ఏఎంసీ చైర్మన్‌గా గొండేల భారతి ఇటీవల నియామకమైంది. ఈ నేపథ్యంలో మబగాంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను పలువురు నాయకులు శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పెరుమాళ్ల తవిటినాయుడు అధ్యక్షతన నాలుగు మండలాల ఎస్సీసెల్ అధ్యక్షులు, దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యే కృష్ణదాస్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న సీఎం జగన్‌కు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న సామాజిక సాధికారిత యాత్ర వచ్చే ఎన్నికల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని చాటిచెబుతుందన్నారు. కార్యక్రమంలో జలుమూరు ఎంపీపీ వాన గోపి, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి

- ఎమ్మెల్యే కృష్ణదాస్



ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఈవో చిన్నారావు

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేట నియోజకవర్గానికి ప్రధాన కేంద్రమని.. దీనిని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పంచాయతీ ఈవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సవర చిన్నారావు సర్పంచ్ బూరల్లి శంకర్‌తో కలసి మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. పంచాయతీలో పారిశుద్ధ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని ఈవోకు సూచించారు. అలాగే సిబ్బంది పనితీరు మెరుగు పరచాలని, పంచాయతీ ఆదాయవనరులు పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటి సమస్యలు అప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పక్కా భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం



హెల్త్‌క్లినిక్ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మప్రియ తదితరులు

నరసన్నపేట: సచివాలయాల్లో రైతుల కోసం ఆర్‌బీకేలు, రోగుల కోసం వెల్‌నెస్ కేంద్రాలను ప్రభుత్వం నిర్మాణం చేపడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ అన్నారు. చెన్నాపురంలో నూతనంగా నిర్మించిన ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రాలకు నూతన భవనాలను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం ముందు చూపుతో ఆర్‌బీకేలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఎంపీడీవో బి.మధుసూదనరావు, సర్పంచ్ కొంక్యాన వేణమ్మ, నాయకులు బార్ల వేణుగోపాలరావు, లుకలాపు రవి, మల్ల విశ్వనాదం, కొంక్యాన నర్సింహమూర్తి, సతివాడ రామినాయుడు, బొబ్బాది ఈశ్వరరావు ఉన్నారు.

'ఎల్ఐపీ లక్ష్యాలను అందుకోవాలి'



హిరమండలం: మాట్లాడుతున్న డిప్యూటీ ఈవో పగడాలమ్మ

హిరమండలం: వెనుక బడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన (ఎల్ఐపీ) లెర్నింగ్ ఇంప్రూమెంట్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తరగతి గదిలో విధిగా అమలు చేయాలని టెక్కలి ఉప విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఇంగ్లిష, సైన్సు సబ్జెక్టుల ఎల్ఐపీ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. చదువులో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఉపాధ్యాయుల వద్ద లెసన్ ప్లాన్, టీఎల్ఎం టీచింగ్ డైరీలు వంటివి విధిగా ఉండాలన్నారు. ఎంఈవో కె.రాంబాబు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ టి.కేశవరావు, సీఆర్ఎంటీలు ధనుంజయరావు, రమేష్ ఉన్నారు.

ముగిసిన శిక్షణ

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రెండు రోజులుగా ఉపాధ్యాయులకు నిర్వహించిన లిప్ శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఎంఈవో యు. శాంతారావు మాట్లాడుతూ.. శిక్షణలో గమనించిన విషయాలను విద్యార్థులకు అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు శిక్షణ

మెళియాపుట్టి: సైన్స్ బోధన మెరుగు పడడానికి ఉపాధ్యాయులకు అభ్యసనాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని మెళియాపుట్టి జెడ్పీ పాఠశాలలో నిర్వహించారు. దీనిద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన అందించగలమని కోర్స్ డైరెక్టర్‌లుగా వ్యవహరించిన ఎంఈవోలు దేవేంద్రరావు, పద్మనాభరావు అన్నారు. నల్ల తారకరామారావు, రాజశేఖర్‌లు రిసోర్స్ పర్సన్‌లు గా వ్యవహరించి అభ్యసనాభివృధి శిక్షణ ఇచ్చారు.

వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం



మాట్లాడుతున్న కొండలరావు

నరసన్నపేట: స్త్రీ, పురుషులు సమానమేనని, జండర్ వివక్షత నిర్మూలనకు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ కొండలరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీలు, సీఎఫ్‌లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జెండర్ వివక్షత నిర్మూలనకు వీలుగా కేంద్ర ప్రభుత్వం నెల రోజుల కార్యక్రమం ప్రకటించిందన్నారు. దీనిని గ్రామాల్లో వెలుగు సిబ్బంది బాధ్యతగా చేపట్టి స్త్రీ, పురుషులు సమానమేనని చాటి చెప్పాలని సూచించారు. శనివారం నుంచి మొదలవుతున్న ఈ కార్యక్రమం వచ్చే నెల 22వ తేదీతో ముగుస్తోందన్నారు. ఏపీఎంలు హేమసుందర్, సాయిలక్ష్మి, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి లుకలాపు కళావతి పాల్గొన్నారు.

రైతులు అధికారుల సలహాలు పాటించాలి

మెళియాపుట్టి: రైతులు వ్యవసాయాధికారుల అధికారుల సలహాలు పాటిస్తూ పంటలను సాగు చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య అన్నారు. సిరియాఖండి ఆర్‌బీకేలో మండల ప్రత్యేక అధికారి భవానీశంకర్‌తో కలిసి రైతులకు విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు. రబీలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు. మండల వ్యసాయ శాఖ అధికారి దానకర్ణుడు ఉన్నారు.

ఆధ్యాత్మిక శోభ



నరసన్నపేట: చిక్కాలవలస శివాలయంలో లక్ష దీపారాధన చేస్తున్న మహిళలు

కార్తీక ద్వాదశి సందర్భంగా గ్రామాల్లో శుక్రవారం ఆధ్యాత్మిక శోభ నెలకుంది. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి పూజలు..సహస్ర దీపారాధన చేశారు. అలాగే హరినామసంకీర్తన సత్సంగంలో భక్తులు పాల్గొన్నారు. కుంకుమ పూజలు చేపట్టారు.



ఎల్.ఎన్.పేట: శ్యామలాపురం పునరావాస కాలనీలోని ఉమామల్లేశ్వర స్వామి ఆలయంలో సహస్ర దీపారాధన చేస్తున్న భక్తులు

సంక్షిప్తంగా..

త్వరగా పనులు ప్రారంభించాలి

సారవకోట: అంగన్‌వాడీ కేంద్రాలకు నాడు–నేడు పథకం ద్వారా మంజూరైన పనులు త్వరగా ప్రారంభించాలని ఎంపీడీవో ఆర్.రాంబాబు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సారవకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలంలో కొత్తగా నాడు–నేడు పథకం ద్వారా మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయా పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మండలంలో 26 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరమ్మతులకు నిధులు మంజూరైనట్టు వెల్లడించారు. సీడీపీఓ హెచ్.కె.కామాక్షి, ఎంఈవో ఎంవీ రమణ, డీఈఈ సత్యన్నాయుడు ఉన్నారు.

పొలంబడి నిర్వహణ

బూర్జ: యాజమాన్య పద్ధతులు పాటిస్తున్న పాలవలస, అన్నంపేట గ్రామ సచివాలయాల పరిధిలోని రైతులకు వ్యవసాయ రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల సంస్థ నుంచి వచ్చిన ధ్రువీకరణ పత్రాలను ఏడీఏ సీహెచ్ వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వి.రాజేశ్వరరావు, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఉత్పత్తి దారుల సంఘం, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 55 మంది రైతులు సాగుచేసిన పంటలు పరిశీలించారు. తరువాత సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు అందజేశారు. పంట ఉత్పత్తుల శాంపిల్స్ సేకరించారు. పురుగు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు. కొత్తూరు ఏడీఏ బి.రాజగోపాలరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీహెచ్ చిన్నంనాయుడు. జి.జగన్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ

కొత్తూరు: ఓటరు నమోదు కోసం స్థానిక తహసీల్దార్ చక్రవర్తి ఆధ్వర్యంలో కొత్తూరులో బైక్‌లతో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిసెంబర్ తొమ్మిదో తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకోవడానికి గడువు ఉన్నందున అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అన్నారు. ర్యాలీలో ఈవోపీఆర్డీ కృష్ణారావు, ఆర్ఐ గిరిష్ కుమార్, వీఆర్వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.